తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
21 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

## సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి

# త్వరితగతిన పరిష్కరించాలి



### నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 20 (జనంసాక్షి) :**
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం రోజు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

**గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ పై పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం సమీక్ష..**

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కమీషనరేట్ వ్యాప్తంగా శాంతి, సంక్షేమ కమిటీలతో సమావేశాలు నిర్వహించాలన్నారు.

పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా వుంటూ బారికేడ్ లు, లాఠీలు, హెల్మెట్‌లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.

ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్‌స్పెక్టర్ అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జ్‌గా నియమించాలని, తిరిగి సెక్టార్‌లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్-సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన కొత్త సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో

మిగతా11లో

## ఐటీ సాంకేతిక విప్లవ యోధుడు

# రాజీవ్ గాంధీ

- సుడా నిధులతో నూతన కాంస్య విగ్రహ ఏర్పాటు, కూడలి సుందరీకరణ కోసం టెండర్లు పూర్తి
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- ఆర్థిక సంస్కరణల సృష్టికర్త ...18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన రాజీవ్ గాంధీ.
- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

11




## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా,

# వినియోగంపై గట్టి నిఘా

డోపమ్స్ పోర్టల్ ద్వారా డ్రగ్ పెడ్లర్స్, ఇతర అనుమానితుల గుర్తింపు

జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 20 (జనంసాక్షి) :**
మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ఫ్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణ చేసే వారిపై పీ.డీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

మిగతా 11లో

## జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికైన వెంకన్నకు ఘన సన్మానం



**కథలాపూర్,ఆగస్టు 20( జనం సాక్షి )**భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్య క్షులుగా ఎన్నికైన రాచమడుగు వెంకటేశ్వర్రావు కి భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు కేంద్రమంత్రి బండి సంజయ్ మరియు వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి వికాస్ రావు శు భాకాంక్షలు తెలియజేశారు. కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానంఈ ఎన్నిక పట్ల కథలాపూర్ మండలంలోని నాయకులు, కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేసారు.

# నగరంలో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 20 (జనం సాక్షి) :** నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఉదయం ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ పనులను తనిఖీ చేశారు. ఆర్యనగర్, ప్రగతినగర్, ఖిల్లా రోడ్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. విధులకు హాజరైన శానిటేషన్ సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులను నిశితంగా పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని నివాస ప్రాంతాలలో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు శానిటేషన్ సిబ్బంది ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చూడాలన్నారు. డ్రైనేజీలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలని అన్నారు. ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ విభాగం నిర్వహణలో నిర్ల క్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ పక్కాగా విధులు నిర్వహిం చాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు ఉన్నారు.

# పద్మశాలీయులను చులకన చేస్తే సహించం

### గోనె ఎల్లప్ప, కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు.




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 20 (జనంసాక్షి).** సిరిసిల్ల పద్మశాలి సామాజిక వర్గాన్ని చులకన చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు గోనేఎల్లప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. సిరిసిల్ల శాసన సభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మానేరు లో వాగులో చెక్ డ్యాములు కడితే కొట్టుకు పోయాయని ఇసుకను అక్రమంగా తరలించుకుపోయిందుకే కుట్రలు చేశారని చేసిన బిఆర్ఎస్ నిజం కాదా అంటూ ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ పై బిఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ చేసిన విమర్శలను తప్పు పట్టారు. జిల్లాలో బిఆ ర్ఎస్ నాయకులు ఆక్రమించుకున్న భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటే తప్పుడు విమ ర్శలు చేయడం తగదని మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బతుకమ్మ చీరల బకాయిలు పెట్టిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. నేతన్నల సమస్యల విషయంలో అసెంబ్లీలో కేటీఆర్ ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. ఇప్పటికీ సిరిసిల్ల నేతన్నలు బ్యాక్ బిల్లింగ్ సమస్యతో సతమతం అవుతున్నారని అన్నారు. గతంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పద్మశాలీల పట్ల మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. పద్మశాలీలను రాజకీయంగా ఎదగకుండా చేస్తున్నది ఎవరో పద్మశాలి సమాజం ఆలోచించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నాల్దాస్ దాస్ భాను, లక్ష్మీపతి, నరేష్, అడ్డ గట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరకు రోడ్డు ఎక్కిన రైతులు

## ముందస్తు ప్రణాళిక లేక ఇబ్బంది పడుతున్న రైతులు



**గంభీరావుపేట ఆగస్టు 20 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజు యూరియా కొరకు ప్రధాన రహదారి అయినటువంటి కామారెడ్డి సిద్దిపేట రోడ్డుపై బైఠాయించారు, రైతులు మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి సాగు చేసుకున్న పంటలకు యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రైతుల అవసరాలకు సరిపడే విధంగా సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. మండలంలో విస్తీర్ణం, పంటల వివరాలు సేకరించి అవసరమయ్యే ఎరువులపై ముందస్తు ప్రణాళిక చేయాల్సి ఉండేదన్నారు.  ముందస్తు ప్రణాళిక చేయకపోవడం వల్లే బస్తా యూరియా కోసం గంటల తరబడి అర్ధరాత్రి వరకు వేచి ఉండాల్సిన పరిస్థితులకు కారణమైన యంత్రాంగంపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గత నాలుగైదు రోజులుగా అన్నదాతలు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారు,ఇప్పటికైనా యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను ప్రభుత్వం పట్టించుకోని పరిష్కరిం చాలని రైతులు కోరారు, దీనికి మద్దతుగా బి ఆర్ ఎస్ నాయకులు మద్దతు పలికారు,

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవ

**కథలాపూర్, ఆగస్టు 20( జనం సాక్షి)**మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ భారతరత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి ఉత్సవ కార్యక్రమాన్నిపురస్కరించుకొ ని కథలాపూర్ మండల కేంద్రంలో కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలోజయంతి కార్యక్రమన్ని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పూల అభిషేకంతో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, రాష్ట్ర పీసీసీ కార్యవర్గ సభ్యులు తోట్ల అంజయ్య మాట్లాడుతూ భారతదేశానికి ఐటీ రంగాన్ని పరిచయం చేసినటువంటి ఐటీ రంగా పితామహుడు భారతరత్న రాజీవ్ గాంధీ గారు, అలాగే నేడు మనం వాడుతున్న టెక్నాలజీ ని ఆయన ఆనాటి కాలంలోనే ముందు చూపుతో ప్రపంచంతో పోటీపడేలా భారతదేశానికి ఐటీ రంగాన్ని పరిచయం చేశాడని, సాంకేతిక, సమాచార, అభివృద్ధిపై దృష్టి సారించారని వారు గుర్తుకు చేశారు అలాగే యువతకు 18 సంవత్సరాలకే ఓటును వినియోగించుకునేలా ఓటు హక్కును కల్పించాడు, మహిళలకు అన్ని రంగాలలోనూ సమానత్వం ఉండేలా ఎన్నో సంస్కరణలు చేశాడని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు,ఇ జయంతి ఉత్సవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి,పులి హరి ప్రసాద్, మండల్ కార్యవర్గ సభ్యుడు జవ్వాజి రవి, వెలిచాల సత్యనారాయణ, మండల్ సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వాకిటి రాజారెడ్డి, కారపు గంగాధర్, తలారి మోహన్, అంగ మహేష్, లింగారావు, మ్యదారావేని రాజు, ఎండి మోయిన్, అంజా గౌడ్, భూపెల్లి సాయాబు అలాగే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సేవ కార్యక్రమాలు



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 20, (జనంసాక్షి)** రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్లలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా సానిటరీ ప్యాడ్స్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, అరుణ, రోజా, మంజుల పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### ఎల్లారెడ్డి, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 20. (జనంసాక్షి).** కార్మికుల వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మిండ్ల నిర్మాణకి అవసరమైన ఇసుకను సత్వరం అందించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి ఇబ్బందులు తక్షణం పరిష్కరించాలని కోరారు. కార్మికుల వెల్ఫేర్ స్రీ్కన్ లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న జరిగే కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో నాయకులు రాపల్లి రమేష్, కోల శ్రీనివాస్, నరేందర్, దేవయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన వేములకుర్తి గ్రామస్థులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20, (జనం సాక్షి)** ఇబ్రహీంపట్నం ఎంపీడీవో నూతనంగా బాధ్యతలు చేపట్టి, వేముల కుర్తి గ్రామానికి మొదటిసారి  విచ్చేసిన సందర్భంగా  సలీం ను కాంగ్రెస్ నాయకులు పెంట లింబాద్రి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గురు ముత్యం, గ్రామ కార్యదర్శి గూడూరు శ్రీకాంత్,  మాజీ వార్డ్ మెంబర్స్ సభ్యులు ప్రభాకర్, సిఏ విజయ, పట్నం లక్ష్మణ్, మాజీ డిసిసికాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా సెక్రెటరీ శైలజ లు ఘనంగా సన్మానిం చారు.

# రాజీవ్‌గాంధీ ఆశయాల సాధనకు కృషి




**సుల్తానాబాద్,ఆగస్టు 20(జనంసాక్షి) :** దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు. అంతేకాకుండా, గ్రామపంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందున్న కర్తవ్యం అని చెప్పారు. ఇందుకోసం యువత, కార్యకర్తలు సంసిద్ధులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దన్ నాయక్ దామోదర్ రావు,వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, ,,సాయిరి మహేందర్, పన్నాల రాములు, బిరుదు వేగోళం శంకర్ గౌడ్, చింతల రాజు, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- రైతులకు సరిపడా యూరియా సరఫరా



**సుల్తానాబాద్,ఆగస్టు 20(జనంసాక్షి) :** సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణ చుట్టు విద్యుత్ దీపాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.12 లక్షల 50 వేల రూపాయల నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎన్.ఎస్.టి యంత్రాలను కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం సుల్తానాబాద్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య సహకార సంఘం గోడౌన్ ను, ఎరువుల షాప్ తనిఖీ చేశారు. ఎరువుల విక్రయం వివరాల రిజిస్టర్ పక్కాగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఎక్కడ కొరత లేదని, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా రైతులకు అమ్మాలని, ప్రస్తుత అవసరాలకే కొనుగోలు చేయాలని అనవసరంగా యూరియా నిల్వ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజురమేష్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, ప్రాథమిక పరపతిసహకార సంఘ సుల్తానాబాద్, సీఈవో బూర్గు సంతోష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 25 నుండి మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు



**సుల్తానాబాద్,ఆగస్టు 20(జనం సాక్షి) :** సుల్తానాబాద్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ 2025 - 26వ పాఠశాలల క్రీడా పోటీలు ఈనెల 25 నుండి 28 వరకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రాజయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రంలో మండల విద్యాధికారి రాజయ్య అధ్యక్షతన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 25 నుండి 28 వరకు ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు తీర్మానించడం అయిందని ఆయన తెలిపారు.25న 14,17 సంవత్సరాల బాలికలకు ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్,26 న 14,17 సంవత్సరాల బాలురులకు ఖో ఖో,కబడ్డీ,వాలీబాల్, 28న బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించ బడతాయని అన్నారు. మరిన్ని వివరాల కోసం ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి,పి.డి టి ప్రణయ్ 961833 6976 ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిడిలు,పిఈటి లు వెంకటేష్, ఆసియా, సంధ్య, శ్రీవాణి, సంపత్, సత్యం, ఇక్బాల్,శివ, అజ్జు, ప్రవీణ్, వెంకటేష్, అశ్విని, జ్యోతి పాల్గొన్నారు.



# జాతీయ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి కలక్టరేట్ ముట్టడి

**సుల్తానాబాద్,ఆగస్టు 20(జనంసాక్షి) :** జాతీయ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి కలక్టరేట్ ముట్టడించి అనంతరం కలెక్టర్ కోయ శ్రీహర్షకి వినతి పత్రం అందించి తమ డిమాండ్లు అయిన 1) పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియెంబర్స్మెంట్ ఫీజు బకాయిలు చెల్లించాలి, 2) ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి, 3) విద్యాశాఖ మంత్రిని నియమించాలి, 4) సంక్షేమ హాస్టళ్ళకు సొంత భవనాలను నిర్మించాలి, 5) దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకులాల్లో సీటు కేటాయించాలి, 6) 119 గురుకులాలను మంజూరు చేయాలి, 7) దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కీంను అమలు చేయాలి అని, ఇట్టి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి డిమాండ్లను సత్వరంగా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ మరియు బాలసాని లెనిన్,శిలారపు మహేష్ ,కళావేనా మహేష్,ఈరావేనా రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మెట్ పల్లి,ఆగస్టు 20,(జనం సాక్షి)**మెట్ పల్లి పట్టణం లో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.ఈ సందర్బంగా కూన గోవర్ధన్ మాట్లాడుతూ దూరదృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపేలా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని దేశ ప్రజల హృదయాల్లో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికి,శస్త్ర,సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపి, దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన మహనీయుడు, విజినరీ నాయకుడు రాజీవ్ గాంధీ పేర్కొన్నారు, యువ తను రాజకీయాల్లో ప్రోత్సహించాలన్న లక్ష్యంతో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ దక్కుతుందని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పరశురామ్, సల్మాన్ ఖాన్,సమీర్ సర్కార్,కోయల్కర్ చిరంజీవి,చరణ్, అడ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం టును అకస్మాసిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత



**గంభీరావుపేట ఆగస్టు 20 (జనం సాక్షి):**జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల గాం భిరావుపేట మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం-2 ను ఆకస్మికంగా తనిఖీ నిర్వ హించినారు. ఆయుష్మాన్ ఆరో గ్యం మందిర్ లో అందించే ప్రజా ఆరోగ్య సేవలపై అడిగి తెలుసుకుంటూ, గర్భిణీ స్త్రీల నమోదు మరియు వారికి అందించేటీకాలపై, చిన్నారి 5 సంవత్సరాల పిల్లలకు అందించే టీకాలపై రికార్డులను పరిశీలించి, ఇంటింటి సర్వే ద్వారా గర్భిణీ స్త్రీల నమోదును మరియు టీకాలు వెయ్యకుండా ఉన్న పిల్లలను గుర్తించి, వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతను పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సకాలంలో టీకాలు అందించాలని, జ్వరాల నివారణలో డ్రై డే నిర్వహించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ సంపత్ కుమార్ మరియు ఇన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ , డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల జిల్లాస్థాయి చేతివ్రాత పోటీల నమోదు ప్రక్రియ



**కరీంనగర్, ఆగస్టు 20 (జనంసాక్షి) :** జిల్లా పాలనావిభాగం విద్యాశాఖ, పారమిత విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఉద్యోగులకు , ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించనున్న జిల్లాస్థాయి ఆంగ్ల చేతివ్రాత పోటీల నమోదు ప్రక్రియ ఆగష్టు 21 వ తేదీ నుండి ప్రారంభం కానుందని పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాద్ రావు తెలిపారు. చేతివ్రాత పోటీలలో పాల్గొన దలచుకున్న కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు 2025 ఆగస్టు 21 నుండి ఆగష్టు 31 లోపు తమ వివరాలను క్రింద ఇవ్వబడిన గూగూల్ ఫాం లింక్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా సమర్పించి నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. ఈ పోటీలను ఆదివారం, 2025 సెప్టెంబర్ 7వ తేదీ న కరీంనగర్ లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం గురించి ఏమైనా సందేహాలు ఉంటే కార్యక్రమ సమన్వయకర్త దిడ్డి. అభినవ్ ను 8686080005 నంబరు ద్వారా సంప్రదించవల్సిందిగా తెలిపారు.
గూగూల్ ఫాం లింక్ : %https: //forms .gle/gJ 6rwe gL2s8uJngu7

## కాంగ్రెస్ నాయకులపై వాగ్వాదానికి దిగిన రైతులు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో బుధవారం 460 బస్తాలతో యూరియా లారీ రావడంతో 240 బస్తాలు దించి మిగత 220 బస్తాలు వేరే గ్రామానికి తరలిస్తుండగా రైతులు తమ గ్రామంలో అందరికి ఇవ్వాలని అడుగడంతో మార్కెట్ కమిటి చైర్ పర్సన్ భర్త షేక్ గౌస్ జ్యోకం చేసుకోవడంతో రైతులకు గౌస్‌కు మధ్య గొడవ జరుగడంతో సిఐ శ్రీనివాస్ గొడవ కాకుండా ఇరువర్గాలను శాంతి పచేశారు. మార్కెట్ కమిటీకి సంబంధించిన వారిని యూరియా కోసం అడిగితే సంబంధం లేని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ రైతులను రెచ్చగొడుతున్నారని అనడంతో రైతులు ఆ కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగ ప్రవేశం చేసిన పోలీసులు రైతులను ఆ కాంగ్రెస్ నాయకుడిని సముదాయించారు. రైతులకు సంబంధించిన యూరియా విషయంలో మరోసారి తలదూరిస్తే ఊరుకుండేది లేదని రైతులు షేక్ గౌస్‌ను హెచ్చరించారు.

## అండర్ 15 జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు రాచర్ల బొప్పాపూర్ విద్యార్థిని ఎంపిక



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20,(జనంసాక్షి) :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో రంగా రెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నంలో ఈ నెల 18,19వ తేదిలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 15 వాలీ బాల్ పోటీలకు ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన డి. శృతిక ఎంపికైయ్యారు. బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థి నిలు డి. శృతిక, బి. అశ్లేష సిరిసిల్ల జిల్లా నుండి పోటీలో పాల్గొ న్నారు. అందులో అత్య ంత ప్రతిభ కనబరిచిన డి. శృతిక జాతీ య స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ జాతీయ స్థాయి క్రీడ లు మహారాష్ట్రలోని పూణేలో బాలేవాడి స్టేడియంలో ఈ నెల 26,27 రెండు రోజులు జరుగనున్నాయి. విద్యార్థిని ఎంపిక పట్ల హెచ్ఎమ్ మధుమాలతీ, పిడి అక్బర్, ఉపాధ్యాయ బృందం శృతికను అభినందించారు.

## రేషన్ డీలర్లు నూతన కార్యవర్గం ఎన్నిక



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రేషన్ డీలర్లు బుధవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా అందే చందయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా మహమ్మద్ బాబా, ప్రధాన కార్యదర్శిగా ముక్క శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చల్ల మధుసూదన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా బత్తుల లక్ష్మి, కోశధికారిగా జెవాజి రాజు, ముఖ్య సలహాదారులుగా తాటిపల్లి శ్రీనివాస్, కెమ్మసారం దుర్గయ్య, కార్యం రేణుక మహేందర్, మూడవత్ రాజేశ్వరిలను ఎన్నుకోవడం జరిగిందని రేషన్ డీలర్లు తెలిపారు.

## ఐటిఐ మండెపల్లిలో స్పాట్ అడ్మిషన్స్

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20,(జనంసాక్షి) :** సిరిసిల్ల జిల్లాలోని మండేపల్లి ప్రభుత్వ పారిశ్రామిక శిక్ష ణ సంస్థ స్పాట్ అడ్మిషన్స్ కరపత్రాలను, వాల్ పేపర్లను బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఐటిఐ స్టాఫ్ ఆవిష్కరించారు. ఐటిఐ, ఎటిసిలలో సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని వి ద్యార్థులు వారి ఓర్జినల్ సర్టిఫికేట్స్ తీసుకొని వచ్చి నేరుగా అడ్మిషన్ కావచ్చన్నారు. టిఏటిఏ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం వలన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించబడుతుందన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయ్యి ఉండాలన్నారు. ఈ నెల 28వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం 8688612666 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్‌లు మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, టెలికాం, ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, ఏఎంసి డైరెక్టర్లు సూడిది రాజేందర్, మెండే శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ రవీందర్ గుప్తా, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుర్రపు రాములు, బండారి బాల్‌రెడ్డి, బాపురెడ్డి, పుల్లయ్యగారి తిరుపతి గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు సిరిపురం నరేందర్, అనిల్ నాయక్, పొన్నాల మల్లారెడ్డి, షకీల్, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ ధర్నా




**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20,(జనంసాక్షి) :** వీర్నపల్లి మండల కేంద్రంలో విద్యార్థులకు పాఠశాల సమయానికి బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం రెండు గంటలపాటు మర్రిమడ్ల, ఎల్లారెడ్డిపేట ప్రధాన రహదారి పై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యా సంస్థల సమయానికి బస్సులు నడపాలని సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని విద్యార్థులు వారి క్లాసులు మిస్ అవుతున్నారని అన్నారు. పాఠశాల సమయం ఉదయం 08:40 అయితే 9:30కి బస్సులు రావడంతో మధ్యాహ్నం భోజనానికి విద్యార్థుల అంచన వేయలేకపోతున్నారు. కొన్ని గ్రామాలలో విద్యార్థులకు బస్సులు ఆపడంలేదని విద్యార్థుల సమస్యలు పరిష్కారించుమని గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళిన ఇంతవరకు సమస్యలు పరిష్కారం కాలేదని, డిపో మేనేజర్ దృష్టికి చాలాసార్లు తీసుకెళ్ళిన పట్టించుకోని పరిస్థితి ఉందని ఇప్పటికైనా విద్యా సంస్థల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించి విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. పోలీసులు సముదాయించిన వినకపోవడంతో ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను డిపో మేనేజర్‌తో మాట్లాడించారు. డిపో మేనేజర్ రేపటి నుండి బస్సులు సమయానికి పంపించి మోడల్ స్కూల్‌కి ప్రత్యేక బస్సు నడుపుతామని హామి ఇచ్చారు. దీనితో ధర్నా విరమింపజేశారు. సమస్య పరిష్కారం కాకపోతే విద్యార్థులతో కలిసి డిపో ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రవీణ్, దివ్య, సాత్విక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు



**యైటీంక్లయిన్ కాలని ఆగస్టు 20 (జనంసాక్షి) :** పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలో స్వర్గీయ మాజీ యువ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ మన దేశంలో కమ్యూనికేషన్ టెక్నాలజీ పరిచయం చేసే ఈనాడు ఐటీ రంగంలో అగ్రగామిగా మన దేశం ముందుకు పోతున్నదీ అంటే ఆనాడు రాజీవ్ గాంధీ వేసిన పునాది అన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన ప్రధాని, యువకులకు 18 సంవత్సరాలకు ఓటు హక్కును కల్పిస్తూ చట్టం చేసి దూర దృష్టి కలిగి నేత రాజీవ్ గాంధీయని, ప్రపంచ దేశాలలో ఎవరికి సాధ్యం కాని విధంగా కేవలం 40 సంవత్సరం వయస్సులోనే దేశ ప్రధానమంత్రి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప వ్యక్తియన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గుండేటి రాజేష్, ఆర్. కేశవులు, యాదగిరి తిరుపతి, ఇరికి మహేష్. అనుమ రాములు, మోత్కు అవినాష్, సారయ్య నాయక్, యండి. ఫాయజ్, రాజేశం, రాకేష్, ఇరికి రాజేశ్వరి, వెంకటేష్, శ్రీనివాస్, రాజు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80 వ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 20 (జనం సాక్షి):** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకరి రమేష్, దేశిని కోటి,పొనగంటి మల్లయ్యలు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కమ్యూనికేషన్ రంగంలో సాంకేతిక రంగంలో మన దేశానికి విదేశీ పెట్టుబడులు లాంటి అనేకమైన సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధిని, దేశ పురోగతిని చక్కదిద్దారన్నారు. అలాగే 21 సంవత్సరం ఉండబడిన ఓటు హక్కును 18 సంవత్సరాలకే కుదించారని, భారతదేశం కోసం అనేకమైన కార్యక్రమాలు నిర్వహించారని, చివరికి దేశం కోసమే ప్రాణాలర్పించారన్నారు. అలాంటి గొప్ప కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం వాళ్ల తల్లి స్వర్గీయ ఇందిరా గాంధీ కూడా దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. 2004%ౚ%2009లో దేశ ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీకి అవకాశం వచ్చిన పదవి త్యాగం చేసి పదవులు ముఖ్యం కాదు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ బాగుండాలని ఒక ఆర్థిక వేత్త అయినా మన్మోహన్ సింగ్ ని రెండుసార్లు ప్రధానమంత్రిని చేసి దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దారన్నారు.మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించా రన్నారు. ఇలాంటి కుటుంబం కోసం వారి ఆశ సాధన కోసం మనందరం కలిసికట్టుగా పనిచేసే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**రాయికల్ ఆగస్టు 20(జనం సాక్షి)**రాయికల్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో రాజవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించు కున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేంధర్ గౌడ్ మాట్లాడుతూ...రాజీవ్ గాంధీ 1944 ఆగస్టు 20న న్యూఢిల్లీలో జన్మించారని , ఢిల్లీలోని డోన్ బాస్కో స్కూల్ లో చదువుకుని ఉన్నత చదువులకు అతను లండన్ లోని ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకున్నారు 1968లో, సోనియా గాంధీని వివాహం చేసుకున్నాడు, వారికి ఇద్దరు పిల్లలు, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా జన్మించారు.ఆయనకు రాజకీయాలపై ఆసక్తి లేదు. అతను విమాన పైలట్‌గా పనిచేసేవారు. కానీ 1980లో తన తమ్ముడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో అకాల మరణం తర్వాత, రాజీవ్ గాంధీ తన తల్లి శ్రీమతి ఇందిరా గాంధీకి మద్ధతుగా 1981లో రాజకీయాల్లోకి ప్రవేశించాడు. పిదప, 1983లో, అతను ఉత్తరప్రదేశ్ నుండి అమేథీ లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడు. 1984 అక్టోబరు 31న ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఆమె అంగరక్షకులచే హత్యకు గురయ్యారు. అప్పుడు 1984లో రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. తదుపరి జనరల్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించి ప్రధానమంత్రిగా కొనసాగాడు. 1985లో ముంబైలో జరిగిన ఏఐసీసీ సర్వసభ్య సమావేశంలో రాజీవ్ గాంధీ సందేశ్ యాత్రను ప్రకటించాడు. అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ దీనిని దేశవ్యాప్తంగా నడిపింది. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలు (%ూజజ%), పార్టీ నాయకులు కలిసి ముంబై, కాశ్మీర్, కన్యాకుమారి, ఈశాన్య ప్రాంతాల నుండి నాలుగు పర్యటనలు చేశారు. మూడు నెలలకు పైగా సాగిన ఈ యాత్ర ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ముగిసింది.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అయన తెలిపారు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షాకీర్ జిల్లా అధ్యక్షులు రాకేష్ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు జక్కుల సాగర్,సంతోష్, బాపురావు రాజీవ్ రాజేష్ ,సాయి ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపుకు గురైన పరిశీలించిన..మాజీ ఎమ్మెల్యే



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 20 జనం సాక్షి**...నిజంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల మండలంలోని వెంకంపల్లి,తాండూర్, మాటుర్,చినూర్,వాడి, నాగిరెడ్డిపెట్,బంజారా తండా, లింగంపల్లి గ్రామాలలో పంట పొలాలు గత 5 రోజుల నుండి అత్యధికంగా ముంపుకు గురవ్వడంతో వరికులిపోయి రైతులకు చాలా నష్టం వాటిల్లడంతో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ బుధవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం రాంప్రతాప్ థియేటర్లో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ మాట్లాడుతూ... ప్రస్తుత ఎమ్మెల్యేకు రైతుల సమస్యలపైన అవగాహన లేకపోవడం వల్లే సుమారు 5 వేల,,ఎకరాలు ముంపుకు గురై నష్టం ఎక్కువ జరిగిందన్నారు.నియోజవర్గంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముందస్తు చర్యలు చేపట్టి నిజాంసాగర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తించాలి కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేక మునిగిపోయి 5 రోజులయిన పట్టింపులేదని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు సంతోషంగా వరి పంటలు సస్యశ్యామలంగా ఉండేవి అని గుర్తు చేశారు.సకాలంలో రైతులకు పెట్టుబడి సహాయంగా రైతుబందు మరియు కోతల తర్వాత వరి పంటను కొనుగోలు చేసి వారంలోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయించే ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు.ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అడుగడుగునా అన్యాయం చేస్తూ మోసపూరిత హామీలు కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిజాంసాగర్ డ్యాం గేట్లు ఎత్తి దిగువకు వదలాలని సూచించారు.బ్యాక్ వాటర్ ద్వారా నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు 50,000/- ( యాభైవేల) రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.నష్టపో యిన రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ మరియు నేనున్నానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, ఎల్లారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి,నాయకులు మోతే శ్రీనివాస్ ,దుర్గారెడ్డి, వంశీకృష్ణ గౌడ్,గోపాల్, శ్రీనివాస్ గౌడ్,సంతోష్ గౌడ్, బిట్ల మురళి,మిద్దె బాబురావు, కాంతారెడ్డి,వెంకట్ రెడ్డి,ఆది మూలం సతీష్, ఇమ్రాన్,జేలందర్ రెడ్డి,పరిశోధనరెడ్డి,జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ మండల కేంద్రానికి ఆర్ఎస్‌పి



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20 (జనం సాక్షి)**బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చదువే ముఖ్యం అని చెప్పిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ మార్గంలో నడుస్తూ గురుకులాల ప్రిన్సిపాల్ సెక్రెటరీగా ఉన్నప్పుడు గురుకులల్లో చదివే పేద వర్గాల విద్యార్థుల కోసం నాణ్యమైన విద్య ను, పౌష్టికరమైన ఆహారంను అందించి ఉన్నత విద్యావంతులు అవడానికి కృషి చేసిన స్వేరోస్ ఫౌండర్ డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ బుధవారం దోమకొండ మండల కేంద్రానికి చెందినస్వేరోస్ నెట్ వర్క్ వైస్ చైర్మన్ దేవరగట్టు బాలప్రసాద్ వాళ్ళ అమ్మ మరణ వార్తను తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించటానికి వచ్చి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో. స్వేరోస్ చైర్మన్ మామిడాల ప్రవీణ్ కుమార్, దుర్గయ్య, స్వేరోస్ సభ్యులు బట్టెంకి బాల్ రాజు,లక్ష్మణ్, బొంద రాజ్ కుమార్, కర్రోళ్ల రాజు, స్వేరో కోర్ చైర్మన్ బాబు నాయక్, బట్ట రాములు,గంగాల రవీందర్,పాత రాము,మురళి, తమ్మడి రాజు, సాయితేజ, ప్రవీణ్,గజ్జెల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (జనం సాక్షి)**స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించడం జరిగినది అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల లేసి నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడినారు ఈ సందర్భంగా 18 సంవత్సరాలకు యువతీ యువకులకు ఓటు హక్కు అని కంప్యూటర్ రంగంలో కూడా యువతను ముందుకు తీసుకురావాలని ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపట్టిన మహా నాయకుడు అదే విధంగా ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్లరాజు, కామారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, బట్టు మోహన్, జమీల్, చింతల రవీందర్ గౌడ్, పాత శివ కృష్ణమూర్తి, తేజపు ప్రసాద్, జొన్నల నర్సింలు, లడ్డు, అన్వర్ హైమద్, షేరు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, గోసంగి సత్యం, పున్న రాజేశ్వర్ మాజీ గ్రంధాలయం చైర్మన్, భూమని బాలరాజ్, అజీజ్, అతిక్, కిరణ్, లక్కపతిని గంగాధర్, సలీం, , జమీల్, హరికిషన్ గౌడ్, లింగపూర్ ప్రసాద్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు



**ఎడపల్లి, ఆగస్టు 20 ( జనంసాక్షి ) :** పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రూరల్ సీఐ విజయ్ బాబు మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఒక్క మండలి వారు విధిగా పోలీసుల వారి అనుమతితో పాటు ఆన్లైన్ లో వివరాలను నమోదు చేయాలన్నారు. మండపాల వద్ద నిర్వాహకులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పుకార్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దన్నారు. వినాయక విగ్రహాల ఎత్తు విషయంలో సైతం నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించాలని మండపాల వద్ద విద్యుత్ తీగలు తగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలని తద్వారా మెరుగైన వాతావరణం నెలకొంటుందన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని రూరల్ సీఐ విజయ్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్యాల రామ, ఏఎస్ఐ ఇలియాస్, పోలీసు అధికారులతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వినాయక మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**రుద్రంగి ఆగస్టు 20 ( జనం సాక్షి)**మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. రాజీవ్ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధగా వ్యవసాయ మార్కెట్ కమిటి చెర్మెన్ చెలుకల తిరుపతి హాజరై మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికకు రాజీవ్ గాంధీ పుణ్యమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఎర్రం గంగనర్సయ్య, కేసిరెడ్డి నర్సారెడ్డి, తర్రె లింగం, పల్లి గంగాదర్, ఇప్ప మహేష్, వడ్ల నారాయణ, అంబాటి శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# కూలిన వంతెనకు మరమ్మతు



బిచ్కుంద ఆగస్టు 20 (జనంసాక్షి) ఇటీవలే కురిసిన భారీ వర్షాల కారణంగా జుక్కల్ నుండి దోస్తుపల్లి మార్గమున వంతెన కులడం జరిగినది. దీంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రమేష్ దేశాయ్ స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. వెంటనే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వంతెన మరమత్తులు చేయడం జరిగింది. దీంతో ఇరు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మనోజ్ పటేల్ ,కృష్ణ కులకర్ణి మరియు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఫతేపూర్‌లో మహాలక్ష్మి పోచమ్మ విగ్రహాల ప్రతిష్టాపన



బోధన్, ఆగస్టు 20 ( జనంసాక్షి ) : సాలూర మం దలం ఫతేపూర్ గ్రామంలో బుధవారం మ హాలక్ష్మి, పోచమ్మ విగ్రహాల పున ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహాల క్ష్మి పోచమ్మ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన వేద పండితులు అనంతరం భక్తులు గ్రామస్తులకు అన్నదాన ప్రసాదాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ పటేల్ మల్లికార్జున్ బాసరే, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులు చీల శంకర్ లావణ్య, సాలూర పోలీస్ పటేల్ వెంకట్ పటేల్, గంగాధర్, శంకర్, దత్తాత్రి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మినీ ఫంక్షన్ హాల్‌కు భూమి పూజ



రుద్రంగి ఆగస్టు 20 (జనం సాక్షి )రుద్రంగి మండల కేంద్రంలో శ్రీ చైతన్య మున్నూరు కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున మినీ ఫంక్షన్ హాల్ కు అధ్యక్షులు ఎర్రం నరసయ్య ఆధ్వ ర్యంలో భూమి పూజ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీ చైతన్య మున్నూరు కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యుల సౌకర్యార్థం మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇప్ప నరేష్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల రాజనర్సయ్య, కోశా ధికారి చేలకల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఎంగల మల్లేశం, మాజీ ఉపాధ్యక్షులు ఇప్ప మసభ్యులు పల్లికొండ వినయ్, ఆకుల నరసయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జైతాపూర్ లో మహాలక్ష్మి ఆలయ ప్రహరీ గోడ

### నిర్మాణానికి భూమి పూజ



ఎడపల్లి, ఆగస్టు 20 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలోని మహాలక్ష్మి మ ందిరం ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి బుధవారం బిజెపి ఎడపల్లి మం దల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభి ంచారు. ఎంపీ అరవింద్ ధర్మపురి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను నేడు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షులు గోపూరు సాయరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ) రాకాసిపేట్‌లో వృక్షాబంధన్

బోధన్, ఆగస్టు 20 ( జనంసాక్షి ) : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాకాసిపేట్ లో బుధవారం వృక్షాబంధన్ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులచే చెట్లకు రాఖీ కట్టించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, ఉపాధ్యాయులు కృష్ణ, విద్యాసాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



చందుర్తి (జనం సాక్షి): రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినరాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా సమర్థవంతంగా పనిచేసి భారత దేశంలో నూతన టెక్నాలజీని ప్రవేశపెట్టారని,గ్రామ పంచాయతీలకు నేరుగా ఢిల్లీ నుండి నిధులు వచ్చేలా చేశారన్నారు.ప్రపంచానికి యువత వెన్నుముక అని ఆనాడే గుర్తించి యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించారని,వారి నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడిందన్నారు.నేటి తరం యువత వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసికెళ్లాలని పిలుపునిచ్చారు.జవహర్ లాల్ నెహ్రూ,ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ బాటలో నేడు రాహుల గాంధీ నడుస్తున్నారని దేశంలోని అసమానతలు తొలగాలనే సంకల్పంతో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేశారన్నారు.దేశం కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలర్పించారని,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు.రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు మ్యాకల గణేష్, ధర్మపురి శ్రీనివాస్,దూది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



మెట్ పల్లి, ఆగస్టు 20,(జనం సాక్షి)పట్టణంలో డిపో వద్దగల భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ. రాజీవ్ గాంధీ విగ్రహానికి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్.ఈ సందర్భంగా జువ్వ డి కృష్ణారావు మాట్లాడుతూ దూరదృష్టితో ఆలోచిస్తూ భావిత రాల్లో భరోసా నింపేలా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలుతీసుకుని దేశ ప్రజల హృదయాల్లో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిరస్థా యిగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా కొమిరెడ్డి విజయ్ ఆజాద్ గారు మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికిన శాస్త్ర సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపి దేశసేవలో ప్రాణాలు కోల్పోయిన మహనీయుడు విజినారి నాయకుడు రాజీవ్ గాంధీ పేర్కొన్నారు.యువతను రాజకీయాలలో ప్రోత్సహించాలన్న లక్ష్యంతో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ దక్కుతుందని వారి సేవలను మరువలేనివని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ంలో మెట్పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి, అంజిరెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, పొట్ట రాజేశ్వర్, పూదరి నర్సాగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ రాజా రాజారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పల్లికొండ శేఖర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, పల్లికొండ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్, సురేష్,బుర్ర మహేందర్,ముఖీమ్, జాకీర్,ప్రసాద్,బొడ్డు ఆనంద్, షకీల్,ఎల్లేష్, మనీ,బన్నీ, ఈశ్వర్ జ్ఞానేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు



జమ్మికుంట, ఆగస్టు 20 (జనం సాక్షి): రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను పురస్కరిం చుకొని బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియా డారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారన్నారు. సైన్స్ ని,టెలికాం రంగంలో వినూత్న మార్పులు తీసు కొచ్చి శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారన్నారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు. రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండి యా, శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, గొడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గంగారం మహేష్, పెద్ది శివకుమార్, గొడుగు మానస, మీసా రాజయ్య, భోగం సాయిరాం, తోడేటి కిషన్, బండి మల్లయ్య, మర్రి వీరారెడ్డి, పాషా, దాసరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పందుల దాడితో గొర్రె మృతి

ముత్తారం ఆగస్టు 21(జనంసాక్షి) గొర్రెపై పందుల దాడి చేయడంతో గొర్రె మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. అడవిశ్రీరా ంపూర్ గ్రామానికి చెందిన అల్లంల రజినీకాంత్ గొర్రెలను పెంచుతూ జీవిస్తున్నాడు. అయితే బుధవారం తాము పెంచుతున్న గొర్రె పై పందులు ఆకస్మికంగా దాడి చేయడంతో గొర్రె మృతి చెందింది. ఈ సంఘటన వల్ల ఆ కుటుంబం ఆర్థికంగా 20000 రూపా యలు నష్టం జరిగిందని.ప్రభుత్వం స్పందించి తగిన పరిహారం కల్పించాలని బాధితుడు కోరుతున్నాడు. అదేవిధంగా ఈ సంఘటనపై ముత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.



# బీసీపట్ల కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధిని గ్రహించాలి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 20 (జనంసాక్షి) :** బీసీల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి చిత్తశుద్ధి లేదని, ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బీసీ అభ్యర్థిని కూడా రెఫర్ చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఘాటుగా విమర్శిం చారు . బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, తెలంగాణకు చెందిన రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. ఏ రాజకీయ పార్టీకైనా, ఏ కూటమికైనా వారి ఇష్టానుసారం అభ్యర్థిని ప్రకటిం చుకోవచ్చనీ, దీనిపై ఎవరికి అభ్యంతరం లేదన్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ చెప్పేది వేరు, చేసేది వేరు. ఆచరణలో చెప్పింది కనిపించడం లేదని, సమతుల్యత ఏమీ పాటించడం లేదని తెలిపారు. నిత్యం కాంగ్రెస్ పార్టీ బీసీ జపమే చేస్తోంది. కానీ అభ్యర్థుల ఎంపికలో మాత్రం ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఒక్క ఓబీసీ అభ్యర్థి కూడా దొరకకపోవడం కాంగ్రెస్ పార్టీ దుస్థితిని బయటపెట్టిందన్నారు. రాహుల్ గాంధీ తానే ఓబీసీల ఉద్ధారకుడని చెప్పుకుంటున్నాడు. ఆయన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణనే రోల్ మోడల్ అంటున్నాడు. కానీ వీరి మాటలు, మాయమాటలే తప్ప ఆచరణలో ఏదీ జరగడం లేదని ఘాటుగా విమర్శించారు. కులగణన చేశామని గొప్పలు చెప్పుకుంటూ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కానీ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని కూడా నిలబెట్టలేకపోవడం కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బట్టబయలు చేసిందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నిజానికి బీసీ వ్యతిరేక ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. బీసీ అభ్యర్థిని ఉపరాష్ట్రపతిగా నిలబెట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు అండగా ఉండేది బిజెపి మాత్రమేనన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరతను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణం అందించడానికి చర్యలు మోదీ, కేంద్ర మంత్రులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**వీణవంక ఆగస్టు 20 (జనం సాక్షి)** వీణవంక దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలోఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. వీణవంక మండల కేంద్రం లో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం స్వీట్స్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది.రాజీవ్ గాంధీ దేశ సమగ్రత,సమైక్యత కోసం తన ప్రాణాలనే ధారపోశారని పేర్కొన్నారు.సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్,ఇన్ ఫర్ స్ట్రక్చర్ డెవలప్మెంట్,రోదసి,పరిశోధన వంటి రంగాల్లోభారతదేశం ఒక ప్రధాన దేశంగా నిలవడానికి రాజీవ్ గాంధీ చేపట్టిన సంస్కరణలే ముఖ్య కారణమని పేర్కొన్నారు.40 ఏళ్ల వయసులోనే భారత దేశానికి ప్రధానమంత్రి అయ్యారని,సమకాలీన భారత రాజకీయాలతో పాటు ప్రపంచ రాజకీయాలపై రాజీవ్ గాంధీ లోతైన ముద్రవేశారని కొని ఆడారు. ప్రధానమంత్రిగా భారతదేశానికి కొత్త రూపాన్ని ఇచ్చారని,ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు కృషి చేయాలని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని,నిత్యం పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేశారని ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్,మాజీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

## వచ్చే నెల నుంచి బ్యాగుల్లో రేషన్ బియ్యం




**మంథని, (జనం సాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతుంది. రాష్ట్రంలోని రేషన్ కార్డు దారులకి శుభవార్త చెప్పబోతుందని సమాచారం. మూడు నెలల రేషన్ ఒకే సారి పంపిణీ చేశారు కనుక.. ఆగస్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది. వచ్చె నెల అనగా సెప్టెంబర్ నుండి రేషన్ పంపిణీ తిరిగి ప్రారంభం కాబోతుంది. ఈ క్రమంలో రేషన్ తీసుకునే వారికి ఉచితంగా రేషన్ బ్యాగులను ఇవ్వనుంది. ఈ బ్యాగుల్లో సన్న బియ్యంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా ఉంటాయని తెలుస్తోంది. ఇప్పటికే ఈ బ్యాగులు రాష్ట్రంలోని అన్ని రేషన్ డిపోలకు చేరాయని అధికారులు తెలిపారు. సెప్టెంబర్ నెల నుంచి రాష్ట్రంలోరేషన్ తీసుకునే వారికి సన్న బియ్యంతో పాటు ఈ ప్రత్యేకమైన బ్యాగులను ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ బ్యాగును బయట కొనాలంటే రూ.50 వరకు ఉంటుంది. ఈ బ్యాగులపై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ఫొటోలతో పాటుగా.. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో కూడా ఉంటుంది. అలానే ఈ బ్యాగు మీద ఇందిరమ్మ అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలకు సంబంధించిన వివరాలను కూడా ముద్రించారు.

## ఆదివరాహ స్వామి ఆలయ కమిటీ నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరాహ స్వామి ఆలయ కమిటీ నూతన పాలకవర్గం నియామకం కోసం తెలంగాణ దేవాదాయ శాఖ చీఫ్ సెక్రటరీ శైలజ అయ్యన్నార్ ఉత్తర్వులు జారీ చేశారని ఆలయ ఈవో కాంత రెడ్డి తెలిపారు. ఈనెల 18న నోటిఫికేషన్ విడుదల కావడం జరిగిందని నోటిఫికేషన్ విడుదలైన తేదీ నుంచి 20 రోజుల్లోగా ఆసక్తి కలవారు తమ దరఖాస్తులను కరీంనగర్ లోని సహాయ దేవాదాయ శాఖ కార్యాలయంలో నేరుగా గాని లేదా తనకు గాని దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎం ఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలం గారపల్లి గ్రామానికి చెందిన సబ్బాని దివ్య కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. దివ్య నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకుడు బుధవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## టియూడబ్ల్యూ.జె ( ఐ.జె.యూ.) జిల్లా ఉపాధ్యక్షులు అల్లె రాముకు సన్మానం



**రాయికల్ ఆగస్టు20 (జనం సాక్షి):**రాయికల్ పట్టణంలో బుధవారం ఇంద్రప్రభ సీనియర్ రిపోర్టర్ సయ్యద్ రసూల్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐ.జె.యూ.) జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా గెలుపొందిన సీనియర్ జర్నలిస్ట్ అల్లె రాము ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంద్ర ప్రభ సీనియర్ రిపోర్టర్ సయ్యద్ రసూల్, మల్లాపూర్ పాత్రికేయులు మిడిదొడ్డి మల్లేష్ , పెంబి మహేష్ , సుతారి సురేందర్ , రాయికల్ పాత్రికేయులు ఉరుమడ్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలకు అమ్మ కాంగ్రెస్ పార్టీ



**మల్లాపూర్ ఆగస్టు20( జనం సాక్షి)** మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాసరెడ్డి ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025 రబీ సీజన్ (అక్టోబర్ 2024 %-% మార్చి 2025)లో తెలంగాణకు అవసరమైన 9.87 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా స్థానంలో 12.47 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేస్తే అందులో 10.43 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అమ్మినది. మిగిలింది 2.04 లక్షల టన్నులు ఖరీఫ్ సీజన్ ఓపెనింగ్ స్టాక్‌గా ఉంది. ఈ ఖరీఫ్ సీజన్ (ఆగస్టు 2025 వరకు)లో కావాల్సిన 8.30 లక్షల మెట్రిక్ టన్నులలో ఇప్పటివరకు 5.18 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రం సరఫరా చేసింది. తెలంగాణాలో ఈ రోజు వరకు మొత్తం అందుబాటులో ఉన్న యూరియా %-% 7.22 లక్షల మెట్రిక్ టన్నులు.అయినా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ముందుగానే "స్టాక్ లేదు" అని అబద్ధాలు చెప్పడం, ఈ భయంతో రైతులు ఒక్కసారిగా యూరియా కోసం షాపుల వద్దకు చేరుకోవడం, దళారులు బ్లాక్ మార్కెట్ కొనుగోలు చేయడం వలన రాష్ట్రంలో కృత్రిమ కొరత ఏర్పడింది. దీన్నే "రన్ ఆన్ ఫర్టిలైజర్" అంటాం. ప్రపంచ సమస్యలు అనేకం పీడిస్తున్న, ప్రజలపై దాని ప్రభావం పడకుండా ప్రధాని మోదీ ఏ లోటు చేయకుండా సేవలు అందిస్తున్నారు.. అందుకే దేశ ప్రజల్లో ఆయనలోని అభిమానం, గౌరవం ఆకాశాన్ని దాటేస్తున్నాయి. దీన్ని భరించలేకనే, కేవలం రాజకీయాల కోసం.. ఇప్పటికే అరిగోస పడుతున్న రైతులను ఆగం చేసి, ఈ కృత్రిమ కొరత సృష్టింది కాంగ్రెస్ పార్టీ అని బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి మండల ప్రభాకర్ పీస్ రాజేందర్ గారు మండల ప్రధాన కార్యదర్శి ముద్దం రాజశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఆకుల సతీష్ పాల్గొన్నారు

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

### 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలి



**రాయికల్ ఆగస్టు 20(జనం సాక్షి):**వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ సూచించారు. బుధవారం పట్టణంలోని మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో గణేష్ ఉత్సవ కమిటీలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు పోలీస్ శాఖ పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేయాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలు,రాత్రి వేళల్లో గుంపులు, విద్యుత్ వైర్ల కింద విగ్రహాలు ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్ల వినియోగం అనుమతించబడుతుందని చెప్పారు.మండపాల్లో మద్యం సేవించడం, పేకాట,అసభ్యకర నృత్యాలు, అన్యమతాలను కించపరిచే ప్రసంగాలు,పాటలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరగాలన్నది పోలీసుల అభిలాష అని డీఎస్పీ రఘు చందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూలర్ సీఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు, ఏఎస్ఐ దేవేందర్, కానిస్టేబుల్ సుమన్, రమేష్, తిరుపతి, విద్యుత్ శాఖ ఏఈ నవీన్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆకునూరు పాఠశాలలో సైకిళ్ల పంపిణీ



**సైదాపూర్ ఆగస్టు 20( జనం సాక్షి)**సైదాపూర్ మండలంలోని ఆకునూరు గ్రామంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా సైకిళ్లను పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి వారు విద్యార్థులని ఉద్దేశిస్తూ మాట్లాడారు ఈ యొక్క సైకిల్ కార్యక్రమం గొప్ప అవకాశం అని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని, మంచి మార్కులు సాధించి మండలంలో ఆకునూరు గ్రామానికి పేరు తెస్తారని అన్నారుమాజీ సర్పంచ్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు పాఠశాల మౌలిక సదుపాయాల కోసం కేంద్ర మంత్రి నుండి నిధులు తెచ్చి పాఠశాలలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకొని ఇవాళ అసెంబ్లీ కన్వీనర్ గా ఇదే పాఠశాలలో మాట్లాడడం చాలా గర్వకారణంగా ఉందని అభిప్రాయపడ్డారు. మండల అధ్యక్షుడు దంచినల శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల నుంచి కనీసం ఐదు త్రిబుల్ ఐటీ సీట్లు సాధించి తిరిగి సంజయన్నకు గిఫ్ట్ గా ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్యాల ప్రియా రెడ్డి, జిల్లా కార్యదర్శి వీరమల్ల రవీందర్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సంపత్, సహదేవ్ రెడ్డి లింగారెడ్డి నాగిరెడ్డి రాంరెడ్డి పెరిక పల్లె సుధాకర్ శశిధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి గంగిశెట్టి శ్రీకాంత్ చంద్రమౌళి విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**నాగిరెడ్డిపేట్, ఆగష్టు 20 జనం సాక్షి.**..మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని,భారతరత్న శ్రీరాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొని,రాజీవ్ గాంధీ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూరాజీవ్ గాంధీ దేశానికి ఎనలేని సేవలందించిన మహానాయకుడనీ,యువ భారత నిర్మాణానికి పునాదులు వేసిన దూరదృష్టి కలిగిన నేత. ఆయన సాంకేతికత,విద్య, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలానికి చేసిన కృషి భారతదేశాన్ని ఆధునిక యుగంలోకి నడిపించింది. దేశంలో ఐటీ విప్లవానికి ఆయన వేసిన బీజాలు ఈరోజు మనదేశాన్ని ప్రపంచానికి తెలియజేసే స్థాయికి తీసుకువచ్చాయుని అన్నారు. అంతేకాకుండా,రాజీవ్ గాంధీ ఆశయాలు నేటి యువతకు ప్రేరణగా నిలవాలని ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థాయి ప్రతినిధులు పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు.

# ఆన్లైన్లో వివరాలు నమోదు చేసుకోవాలి




**చొప్పదండి, ఆగస్టు 20 (జనం సాక్షి):**చొప్పదండి మండలంలోని గ్రామలలో గణేష్ మండపా లను ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత , బందోబస్తు కోసం తమ గణపతి మండప వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబందించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ , మండపాలకు సంబందించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించినది అన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత , బందోబస్త్ ఏర్పాటు చేయడానికి పోలీస్ వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వహకులు గణేష్ విగ్రహాలను వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు , ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటరు లేదా మొబైలు నందు అప్లై చేసుకోవాలన్నారు. అందుకోరకు %http:// policeportal .tspolice .gov.in/index.htm% అనే సైటు నందు వివరాలు పొందు పరిచి అప్లికేషన్ ను పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని , ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న ,నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని నరేష్ రెడ్డి తెలిపారు.

# పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని సిరిపురం బ్యారేజ్ వద్ద ప్రెస్ మీట్ లో పుట్టమధు మాట్లాడుతూ.. బ్యారేజీ నుండి నీళ్లను వృధా కిందికి వదిలిపెడుతున్నారని మాట్లాడడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు .ఈ సందర్భంగా నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,తెలంగాణ బోర్డు విద్యుత్ నియంత్ర కమిటీ సభ్యులు శశి భూషణ్ కాచే, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ... సరిపోయినంత భారీ వర్షం వల్ల బ్యారేజీలలో వరద నీరు చేరి బ్యారేజ్ నిండుకుండలా ఉండడం ద్వారా వరద నీటిని అధికారులు కిందికి వదులు తున్నారని ఇది కూడా తెలవకుంటే పుట్ట మధు అజ్ఞానానికే వదిలేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత రైతులు బ్యారేజ్ల ద్వారా నష్టపోయారే తప్ప ఈ ప్రాంత రైతులకు ఒక్క చుక్కనీరు అందించిన పాపాన పోలేదని గత ప్రభుత్వం లో బ్యారేజీల బ్యాక్ వాటర్ ద్వారా పంట పొలాలు వరద నీరు చేరి ఈ ప్రాంత రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత ఇసుకను దోచుకుని ప్రభుత్వాన్ని నడిపించిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు అన్ని తెలుసు కాబట్టి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దతింపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా ప్రభుత్వాన్ని నిర్మించారని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని వారన్నారు. ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో జేఎన్టీయూ, పాలిటెక్నిక్, ఐటిఐ డిగ్రీ ఇంటర్ తదితర కాలేజీలను ఈ ప్రాంత విద్యార్థుల కోసం తీసుకువచ్చి మంచి విద్యను అందించాలని సంకల్పంతో మా శ్రీధర్ బాబు ముందుకెళ్తున్నారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు యాజమాన్యాలు




**కామారెడ్డి జిల్లా ప్రతిదీ ఆగస్టు 20 (జనం సాక్షి)**తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ కామారెడ్డి మొదటి జిల్లా మహాసభ రామారెడ్డి మండల కేంద్రంలో ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లోజరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిదిగా బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన వేతన ఒప్పందం తేదీ 30 4వ నెల 2024 తో ముగిసింది ఈ కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి పెరిగిన ధరలను తట్టుకొని జీవనం కొనసాగించాలంటే వేతనాలు పెరగాలి తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో సుమారు 7 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారు. అందులో కామారెడ్డి జిల్లాలో సుమారు 60 వేల మంది బీడీ కార్మికులు ఉన్నారు. ఇతర పరిశ్రమల కార్మికుల వేతనాల కంటే అతి తక్కువగా బీడీ కార్మికుల వేతనాలు ఉన్నాయి అన్నారు. ఈ పరిశ్రమలో బీడీలు చుట్టే కార్మికులకు చేతినిండా పనిలేదు రోజు సగం పని మాత్రమే దొరుకుతుంది కొన్ని బీడీ ఫ్యాక్టరీలలో నాలుగు రోజుల నుండి పది రోజుల లోపు గానే పని దినాలు ఇస్తున్నారన్నారు. అదేవిధంగా బీడీ ప్యాకింగ్ చేసే బీడీ ప్యాకర్లకు ఉత్పత్తి తగ్గడం వల్ల చేతినిండా పని లేక చాలా ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు. వయసు నుండి ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ 600 నుండి 1000 లోపు గానే వస్తుంది బీడీ రంగంలో పనిచేసే అన్ని కేటగిరీలకు చెందిన కార్మికుల కుటుంబం గడవడం చాలా భారంగా మారిందన్నారు. కనీస వేతనాలు చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలను సవరించి జీవో విడుదల చేయాలన్నారు. కానీ దశాబ్దాలు గడిచిన జీవోలు విడుదల చేయడం లేదు 2010 సంవత్సరంలో 32 రోజులు బీడీ కార్మికులు సమ్మె చేస్తే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 41ని విడుదల చేసి యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి జీవన్ అమలు చేయకుండా పెండింగ్ పెడుతూ జీవో నెంబర్ 81ని విడుదల చేశారు మన రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు వ్యవసాయ కూలీలకు మట్టి పని చేస్తున్న కూలీలకు సైతం ప్రతిరోజు 500 రూపాయలకు తక్కువ కాకుండా కూలి ఇస్తున్నారు. నైపుణ్యంతో పనిచేసి బీడీలు చుట్టే కార్మికులకు వేయి బీడీలకు 200 రూపాయలు దాట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బీడీ కార్మికులు ఆందోళనలు చేసి కార్మిక సంఘాలతో ఒత్తిడి చేసి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఆరా కొరగా కొంత వేతనాలు అగ్రిమెంట్ ద్వారా పెంచుకుంటున్నారు తప్ప రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం లేదు బీడీ కార్మికులకు కనీస వేతనాలను ధరలను అనుగుణంగా సవరించి జీవో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉంది బీడీ కార్మికులకు చేతినిండా పని కనీసం రోజుకు 1000 బీడీల చొప్పున నెలకు 26 రోజుల పని దినాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు చెప్పిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా ఆంక్షలు లేకుండా చేయూత పథకం ద్వారా ప్రతి ఒక్కరికి జీవన భృతి నెలకు 4000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే కార్మిక లోకాన్ని పెద్ద ఎత్తున ఏకం చేసి ఆందోళనలు రాష్ట్రవా ృప్తంగా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్ సత్య, జిల్లా నాయకులు ఎస్ కిషోర్, అనీష్, రేణుక, నరసవ్వ, శశికళ, గోపాల్, మురళి, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం లోని కమాన్ పూర్ బస్ స్టాండ్ ఆవరణ లో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో మాజీ భారత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలను మండల అధ్యక్షులు పూల మాల వేసి,కేకు కట్టింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కారు దొంగల అరెస్ట్ వివరాలు వెల్లడించిన ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (జనం సాక్షి)**2025 జూలై 18 న ఉప్పల్వాయి ప్రశాంత్ గౌడ్ తండ్రి వెంకటేష్ గౌడ్,, కామారెడ్డి పిఎస్ మాచారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసినా విషయం ఏమనగా ఇయాజ్ అను వ్యక్తి అతని అనుచరులైన మరో ఆరుగురు వ్యక్తులతో కలిసి ఫేస్బుక్ ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా కార్లు అమ్ముతామని నమ్మించి సెల్ఫ్ డ్రైవింగ్ కోసం కార్లను కిరాయికిచ్చే వ్యక్తుల నుండి కార్లు కిరాయికి తీసుకుని వాటి యొక్క నెంబర్ ప్లేట్ మార్చి ఫేక్ నెంబర్ ప్లేట్ పెట్టి కార్ల యొక్క ఒనర్ల పేరుతో డూప్లికేట్ ఆర్సి, డూప్లికేట్ ఆధార్ మరియు ఇతర కార్డులు తయారు చేసి కార్లను అమ్మి లక్షలలో డబ్బులు తీసుకుని మరల అట్టి కార్లను దొంగిలించి తిరిగి అట్టి కార్లను ఒనర్లకు ఇచ్చివేసి అమాయక ప్రజలను మోసం చేస్తూ ఫోన్ నెంబర్ లను మారుస్తూ తప్పించుకు తిరుగుతున్న ఏడుగురు వ్యక్తులు కలిగిన గ్యాంగ్ ను ఛేదించుటకు ఇట్టి కేసులో ఎస్పీ కామారెడ్డి ఉత్తర్వుల మేరకు ఏ ఎస్ పి. కామారెడ్డి టీమ్ ను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతంగా చేసి పరారీలో ఉన్న ఆరుగురు నిందితులను పట్టుకొని కేసును ఛేదించినారు.నిందితుల వివరాలు:%A%1 మహమ్మద్ ఇయాజ్, తండ్రి మహమ్మద్ ఇంహజ్, వయస్సు: 26 నివాసం:గోపినగర్, శేరిలింగంపల్లి మండ లం, రంగారెడ్డి జిల్లా,%A%2 మహ మ్మద్ జాహీద్ అలీ, తండ్రి : గౌసుద్దీన్, వయస్సు:40 నివాసం:శాంతినగర్ కాలనీ, హైదర్ షా కోటె,రంగారెడ్డి జిల్లా. ప్రస్తుత నివాసం .ఇంటి.నెం. 2బి3బి590/ ఏసి, వేంకటేశ్వర కాలనీ,అలంపల్లి, వికారాబాద్,% A%3 పృథ్వీ జగదీష్,తండ్రి:మదన్ మోహన్రా వు, వయస్సు : 21నివాసం: రామచంద్రాపురం,సంగారెడ్డి,%ూ%4 రాచర్ల శివకృష్ణ, తండ్రి:రవీంద్రనాథ్, వయస్సు:22 నివాసం:కొత్తవాడ, హనుమకొండ మండలం, వరంగల్ జిల్లా, ప్రస్తుతం: బీరంగూడ, రామచంద్రపురం, పటాన్ చెరువు, సంగారెడ్డి జిల్లా,%A%5 కర్ణకోట సాకేత్,తండ్రి: బుచ్చిరాములు,వయస్సు:21నివాసం:శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి,%ూ%7 వేములమాడ వివేక్,తండ్రి: శ్రీనివాస్, వయస్సు :24,నివాసం :రామచంద్రపురం మండలం,సంగారెడ్డి,%A%-6. ఆలీ పరారీలో ఉన్నాడు స్వాధీన పరచుకున్న సొత్తు వివరాలు:ఇనోవా కారు ఒక ల్యాప్ టాప్ ఎర్తిగా కారు మైక్రో సిమ్ కార్డులుబాలెనో కారుఏం టి చిప్ కార్డ్ లు మొబైల్ ఫోన్ లు ఫోర్జరీ చేసిన ఆర్ సి లు కారు జిపిఎస్ పరికరము పై తెలిపిన వాటిని స్వాధీన పరచుకుని ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయనైనది.ఈ నేరస్తులు ఇంతకు ముందు శంకర్పల్లి మంచాల ,అంబార్ పేట్ రామచంద్రపురం , చందానగర్ , మియాపూర్, అత్తాపూర్ పోలీసు స్టేషన్ కేసులలో నేరస్తులు గా ఉన్నారు.ఇట్టి కేసు దర్యాప్తులో పాల్గొని కేసుని చేధించిన కామారెడ్డి రూరల్ సీ.ఐ. %ూ%.రామన్, మాచారెడ్డి ఎస్సై %S%.అనిల్, పి సి ఎస్ 'సుభాష్ రెడ్డి ,సిద్దిరాములు, శ్రీకాంత్, ఐటీ సెల్ హెచ్ సి శ్రీనివాస్ పిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## పాడి పశువులతో ఆర్థికంగా వృద్ధి చెందాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**గంభీరావుపేట, ఆగస్టు20(జనం సాక్షి):**పాడి పశువులను సద్వినియోగం చేసుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. గంభీరావుపేట మండలం దేశాయిపల్లి గ్రామంలోని ప్రగతిభవన్ లో 17 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కరికి 2 చొప్పున మొత్తం 34 పాడి పశువులను కలెక్టర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,లి ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలీవరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అంది స్తున్నామని, వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగు లో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని పశు వైద్యాధికారిని ఆదేశించారు. నేడు 17 మంది లబ్ధిదారులకు ఇక్కరికి 2 చొప్పున 34 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఇటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు సమయం పడుతుందని వెల్లడించారు. సబ్సిడీతో పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. పశువుల ద్వారా రోజూ 2000 రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని అన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలనిఆయన సూచించారు. పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని , లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పశు వైద్యాధికారి అంజి రెడ్డి, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పురుమల్ల చ్రేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్చెక్కుల పంపిణీ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 20 (జనంసాక్షి) :**కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పురుమల్ల శ్రీనివాస్ తన కార్యాలయంలో బుదవారం రోజు 39 మందికి సిఎం ఆర్ఎఫ్ లబ్ధిదారులకు సకాలంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... వివిద కారనాలతో ఆస్పత్రిలో ట్రీట్మెంట్ తీసుకున్న వారికి బుధవారం రోజు 39 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను (15 లక్షల రూపాయలు) లబ్ధిదారులకు అందజేశానాని తెలిపారు. సమాజంలోని అవసరమైన వారికి వెంటనే అండగా నిలిచి సహాయం అందించడం, ఆయన ప్రజాసేవా .. తపనకు ప్రతీక, లబ్ధిదారులు ఆనందభరిత హృదయాలతో పురుమల్ల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో మాకు అండగా నిలిచినందుకు మీకు కృతజ్ఞతలు అని లబ్ధిదారులు భావోద్వేగంగా పేర్కొన్నారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ప్రజల సమస్యలకు సమయానుకూల పరిష్కారం అందించే నాయకత్వం అనే విశ్వాసాన్ని మరింత బలపరిచిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు ఢిల్లీలో ధర్నా చేయాలి

### విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకుల డిమాండ్




**మంథని,(జనంసాక్షి) :** బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కేంద్రంలో అధికారంలోకి వచ్చి పదేళ్లు అయిన తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదని.. ఎందుకు నిరసనగా స్థానిక బిజెపి నేతలు ఢిల్లీలో ధర్నా చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాడికొండ శంకర్, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ లు డిమాండ్ చేశారు. నిరసన దీక్షల పేరిట గల్లీలో దీక్షలు మాని ఢిల్లీలో దీక్షలు చేపట్టి తెలంగాణ రాష్ట్రానికి నిధులు తీసుకురావాలని హితవు పలికారు. బుధవారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్క అయిందని ఆరోపించారు. మంథని ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్ గా పుట్ట మధు కమాన్ పూర్ మండలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అంతర్గత సిమెంట్ లు రోడ్లు వేయించడం జరిగిందని, ఆదివరాహ స్వామి గుడికి వెళ్లే దారికి సైతం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి సగానికి పైగా సిసి రోడ్డు వేయడం జరిగిందని, ఆ తర్వాత ఎన్నికలు జరిగాయని అప్పటినుంచి ఇప్పటివరకు ఆ రోడ్డు నిర్మాణ పనులు అక్కడే నిలిచిపోయాయని అన్నారు. విలేకరుల సమావేశంలో కమాన్ పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, సిద్దిపల్లె, జూలపల్లి మాజీ ఉపసర్పంచులు జాబు సతీష్, పోల్దాసరి సాయికుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెండ్లి నారాయణ, కొయ్యడ రవి, దికొండ కొమురయ్య, దండే కిషన్, బోయిని బాలకృష్ణ, కొండి అనిల్, తోట రాజ్ కుమార్, మొహ్మద్ మొకీద్, పొట్ల సతీష్, గుర్రం సతీష్ లు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శికి ఘనసన్మానం

**కోనరావుపేట(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా నియమితులైన గోపాడి సురేందర్ రావును కొనరావుపేట మండల కేంద్రంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి



**కోనరావుపేట(జనంసాక్షి):** యువత రాజీవ్ గాంధీ ఆశయాల నుకొనసాగించాలని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మాజీ సర్పంచ్ చందన గిరి గోపాల్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో స్వర్గీయ రాజీ వ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయ న మాట్లాడుతూ దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికినఆధునిక భారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రధాత, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు పాటుపడాలని ఆయన దేశ అభివృద్ధి కోసం పాటుపడి ప్రాణాలను కోల్పోయాడని ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మాందాల లింబయ్య , ప్రభాకర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు రాస రవీందర్ రెడ్డి , నాయకులు ధర్మయ్య నిత్యానందం అంజి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## కారు బైకు ఢీ కొట్టుకొని ఒకరి మృతి



**గంభీరావుపేట ఆగస్టు 20 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ స్టేజి వద్ద కారు సైకిల్ మోటార్ ఢీ కొట్టుకొని ఒకరు మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు, పోలీసుల వివరాల ప్రకారం, బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో పాల్వంచ మర్రి గ్రామం కు చెందిన కడమంచి వెంకటి సముద్ర లింగాపూర్ కు వెళ్లి తన యాక్టివా పై బండి నెంబర్ టి స్ 17 హెచ్ 9828 గలదానిపై తిరిగి ఇంటికి వచ్చుచుండగా మార్గమధ్యంలో పెద్దమ్మ స్టేజి మూల మలుపు వద్ద ఎదురుగా కారు నెంబర్ టీఎస్ 23 జి0580 గల కారు అతివేగంగా అజాగ్రత్తగా నడిపి యాక్టివాకు టక్కరు ఇవ్వగా వెంకటికి రక్తగాయములు కాగా చికిత్స గురించి నిజామాబాద్ గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకపోగా డాక్టర్ పరీక్షించి చనిపోయినాడు అని తెలిపినాడు. మృతిని భార్య ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినామాని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.



## లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**కుమారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (జనంసాక్షి)**
బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారు మమత నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణంను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేసుకోవాలని లబ్ధిదారుకు సూచించారు. అదేవిధంగా ఈ గ్రామంలో 32 ఇండ్లు మంజూరు కాగా 12 ఇండ్లకు మార్కౌట్ ఇవ్వడం జరిగిందని వాటిలో మూడు ఇండ్లు బేస్మెంట్ లెవెల్, ఒక ఇల్లు రూఫ్ లెవెల్ వరకు నిర్మాణం జరిగాయని ఇప్పుడు ముహూర్తాలు బాగున్నందున మిగతా లబ్ద దారులు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.. ఎలాంటి కొరత రాకుండా స్థానికంగా ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని, మండల స్థాయి అధికారుల కమిటీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వాడే వస్తువుల ధరలను కంట్రోల్లో ఉంచి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం సంతాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను పరిశీలించి ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి సమస్య రాకుండా అధికారులు దగ్గరుండి పరివేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి విజయపాల్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, ఎంపీడీవో సాజిద్ అలీ, మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### రాజీవ్ వల్లే దేశంలో సాంకేతిక విప్లవం...

### ఆయన కృషితోనే ఐటీ,టెలికాం రంగాల అభివృద్ధి

### దేశ యువతకు రాజీవ్ ఒక స్ఫూర్తి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం 20 ఆగస్టు(జనంసాక్షి)
దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు.బుధవారం రోజున స్వర్గీయ మాజీ ప్రధాని,భారత రత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి కేక్ కట్ చేసి పంపిణీ స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మా గాంధీ మాటలను రాజీవ్ నిజం చేశారన్నారు. "రాజ్యాంగ సవరణలు తీసుకొచ్చి గ్రామ పంచాయతీలకే సర్వ హక్కులు, అధికారాలు కల్పించారు రాజీవ్ గాంధీ. స్థానిక సంస్థలను బలోపేతం చేశారుయువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్, ఏ ఎం సి డైరెక్టర్ బుచ్చం రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అకోజు అశోక్ చారి, సాతిని రాకేష్,సమ్మయ్య, కె వి చారి, సోషల్ మీడియా ఇంచార్జ్ కొల విజయ్,కుక్కల చంద్రమౌళి, రత్న నాగరాజు,చెల్కల కిషన్,అల్లం సంపత్,తోపాటు తదితరులు పాల్గొన్నారు



## వెండి పట్టగొలుసులు కడిగిస్తామని వచ్చిన అనుమానస్పద వ్యక్తులను పట్టుకున్న నర్మాల గ్రామస్తులు .. అదుపులో తీసుకున్న పోలీసులు..



**గంభీరావుపేట ఆగస్టు 20 (జనం సాక్షి):**
వెండి పట్ట గొలుసులు కడియాలు కడిగి ఇస్తాము అని యూపీ (ఉత్తర్ ప్రదేశ్) నుంచి వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని అనుమానస్పద వ్యక్తులను నర్మాల గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో నర్మాల బీసీ కాలోనిలో ఓ ఇద్దరు గుర్తు తెలియని అనుమానస్పద వ్యక్తులు వెండి పట్ట గొలుసులు, వెండి కడాలు కేవలం 50/-రూ కె కడిగి ఇస్తామని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓ ఇంట్లో మొగవారు ఎవరు లేని సమయంలో ఓ మహిళా కి మాయ మాటలు చెప్పి కాళ్ళకి వేసుకొని ఉన్న వెండి కడాలను తీయడంతో మహిళకి అనుమానం రావడంతో చుట్టూ ప్రక్కన ఉన్నవారికి చెబుతా అనేసరికి ఇద్దరు వ్యక్తులు పారి పోయారు.అదే సమయంలో గ్రామస్తులు చుట్టూ ప్రక్క వీధుల్లో చూసి ఇద్దరినీ పట్టుకొని వారి వద్ద ఉన్న బ్యాగుల్లో వస్తువులను బయట తీసి చూస్తే నాల్గు ఐదు రకాల కెమికల్ పౌడర్ మరియు యాసిడ్ బాటిల్ దొరకడంతో గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. ఇది ఇలా ఉంటే గత నెలలో గంభీరావుపేట మండల కేంద్రంలో సీతారాం బజారు కాలోనిలో ఇలాగే గుర్తు తెలియని వ్యక్తులు మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో కొంత మంది ఇండ్లల్లో మహిళల వద్ద వెండి పట్టగొలుసులు కడిగి ఇస్తాము అని చెప్పి వివిధ రకాల పౌడర్ మరియు యాసిడ్ తో కడిగి ఇస్తే పట్టగొలుసుల్లో 5 తులాల వరకు వెండి తక్కో వచ్చిందని పలువురు చెబుతున్నారు. వెంటనే పోలీస్ అధికారులు అదుపులో తీసుకొని విచారిస్తామని గ్రామస్తులకు చెప్పడం జరిగింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సిన ఉంది.

## పారిశుద్ధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (జనంసాక్షి)**
డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం సంతాయిపేట గ్రామంలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి నిలువ ఉన్న నీటిని డబ్బాల నుండి కింద పారబోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురిచిన అధిక వర్షాల వలన ఎక్కడపడితే అక్కడ నీరు నిల్వ ఉండే అవకాశం ఉన్నందున పంచాయతీ సిబ్బంది జాగ్రత్తగా నీరు నిలువ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీరు బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీరు బయటకు వెళ్లే అవకాశం లేనిచోట ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయాలని, డ్రైనేజీలలో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, డెంగ్యూ, డయేరియా వంటి



వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగా అన్ని గ్రామ పంచాయతీలలో పకడ్బందీగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఎంపీడీవో సాజిద్ అలీ, తాసిల్దార్ శ్వేత, ఎంపీఓ సరిత రెడ్డి,మండల ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక తరలిస్తున్న ఆటోలను పట్టుకున్న ఎడపల్లి పోలీసులు

**ఎడపల్లి, ఆగస్టు 20 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా బోధన్ నిజాంబాద్ రహదారిపై అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ఆటలలో ఇసుక తరలిస్తున్న ఐదు ఆటోలను బుధవారం పట్టుకున్నట్లు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపారు. ఇసుక తరలిస్తున్న ఆటోలకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పాటు కనీసం కొన్ని ఆటోలకు నంబర్ ప్లేట్లు సైతం లేవని ఈ మేరకు అక్రమ ఇసుక తరలిస్తున్న ఆటో యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యాల రమ వివరించారు.

## కమాన్ పూర్ మండల పార్టీ అధ్యక్షున్ని సన్మానించిన మంథని కాంగ్రెస్ నాయకులు

మంథని, (జనంసాక్షి) :
ఇటీవల నూతనంగా నియమితులైన కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. ఎస్.అన్వర్ నిమంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఐలి ప్రసాద్, ఆకుల కిరణ్, సోషల్ మీడియా కిరణ్ గౌడ్, పెరవేణి లింగయ్య యాదవ్,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలి

యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతా లను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను కరీంనగర్ కమీషనరేట్ నందు అవలంభించాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుచేయడం వలన నేరాలు చేదన, అదుపు చేయగలమన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (ఏ.ఆర్.) భీంరావు, ఏసీపీలు, వెంకటస్వామి (టౌన్), హుజురాబాద్ ఏసీపీ వి. మాధవి, యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్బి), వేణుగోపాల్ (సీటీసీ), సతీష్ , విజయకుమార్ (రూరల్), శ్రీనివాస్ జి (సీసీఆర్బి), నర్సింహులు (సీసీఎస్) లతో పాటు కమీషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్.హెచ్.ఓ. లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మట్టిని తరలిస్తున్న టిప్పర్ బోల్తా

**వేములవాడ, ఆగస్టు 20 (జనంసాక్షి):**
వేములవాడలోని రాజన్న ఆలయం ముందున్న ప్రధాన రహదారి 750 మీటర్ల రోడ్డు విస్తరణ పనుల్లోని మట్టిని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న లారీ బోల్తా పడింది. ఘటన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. రోడ్డు విస్తరణ పనుల మట్టిని కలెక్టరేట్ వెనుక భాగంలోని ఓ కుంటలో పోయాలన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలను, నిబంధనలను కాంట్రాక్టర్ బేఖాతరు చేస్తున్న సైతం పట్టించుకునేవారు కరువయ్యారు. సమాచారం తెలుసుకున్న మీడియా సిబ్బంది అక్కడికి చేరుకొని వివరణ కోరగా కాంట్రాక్టర్ తనకు ఇక్కడే మట్టి పోయాలని ఆదేశాలు ఉన్నాయని ఏం చేసుకుంటారో చేసుకోవాలని మీడియాపై దురుసుగా ప్రవర్తించారు. మట్టిని కేవలం కలెక్టరేట్లోనే పోయాలన్న నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని పలువురి డిమాండ్ చేసారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై గట్టి నిఘా

అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వంటి హానికారకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని, ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. కాగా డ్రగ్ అఫెండర్స్ ప్రొఫైలింగ్ ఎనాలిసిస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (డోపమ్)' పోర్టల్ ద్వారా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య స్పష్టం చేశారు. ఈ పోర్టల్ సహాయంతో ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీ.పీ సూచించారు. మత్తును కలుగజేసే ఔషధాలు పక్కదారి పట్టకుండా, వాటి వినియోగం పై కూడా పర్యవేక్షణ జరపాలని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డీఈఓ అశోక్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్, ప్రాంతీయ రవాణా శాఖ కమిషనర్ దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ సాంకేతిక విప్లవ యోధుడు రాజీవ్ గాంధీ

**◆సుడా నిధులతో నూతన కాంస్య విగ్రహ ఏర్పాటు, కూడలి సుందరీకరణ కోసం టెండర్లు పూర్తి ◆నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ◆ ఆర్థిక సంస్కరణల సృష్టికర్త ...18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన రాజీవ్ గాంధీ. . ◆డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 20 (జనంసాక్షి)** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం రోజు కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని రాజీవ్ చౌక్ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో పాటు పలువురు నాయకులు హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాచర్ల ప్రసాద్, తదితర నాయకులు హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ... 1944 ఆగస్టు 20న ముంబైలో జన్మించిన రాజీవ్ గాంధీ వారసత్వ లక్షణాలను అందిపుచ్చుకొని, తన తల్లి మరణానంతరం రాజకీయాలలోకి వచ్చి ఈ దేశం కోసం ఏమైనా చేయాలని ఎంతో పరితపించి, 1984లో దేశవ్యాప్తంగా 400కు పైగా లోక్ సభ స్థానాలను గెలుచుకొని ప్రధానమంత్రి పదవి చేపట్టడం జరిగిందని, 73, 74 ఆర్థిక సంస్కరణలతో పాటు గ్రామపంచాయతీలకు నేరుగా నిధుల కేటాయింపు విషయంలో వారు చేసిన కృషి ఎంతో గొప్పది, సాంకేతిక విప్లవ యోధునిగా అకుంఠిత దీక్షతో పని చేసి, ఈ దేశంలో ఐటీ, టెలికాం రంగాన్ని స్థాపించి ఈ దేశాన్ని ప్రపంచ దేశాలతో పాటు అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన మహనీయులు, 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించి యువతకు, మహిళలకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించడం జరిగిందని, ఈ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహా నేతను స్మరించుకుంటూ నేడు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో వారు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు దేశప్రజల మనస్సులో వారి పేరు నిలిచి ఉంటుందని, వారి ఆశయ. లక్ష్య సాధన కోసం మేమంతా కలిసి పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకుల యం.డి.తాజుద్దీన్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, కృపా సాగర్, నిహాల్ అహ్మద్, కంకణాల అనిల్ కుమార్, కుర్ర పోషయ్య, వంగల విద్యాసాగర్, దన్న సింగ్, జీడీ రమేష్, రజిత రెడ్డి, యనమల మంజుల, షబానా మహమ్మద్, జ్యోతి, ముల్కల కవిత, శిల్ప, మాదాసు శ్రీనివాస్, కట్ల సతీష్, మంద మహేష్, జొన్నల రమేష్, దిండిగాల మధు, సుంకరి గణపతి, మూల జయపాల్, కుంభాల రాజకుమార్, కర్ర రాజశేఖర్, షహెన్షా, పడిశెట్టి భూమయ్య, కళీం, నూనె గోపాల్ రెడ్డి, అహ్మద్ అలీ, మేరాజ్, అబ్దుల్ రహ్మాన్, మహమ్మద్ ఆమెర్, శ్రీనివాసు, అజయ్, గడప శ్రీను, తోట అంజయ్య, ఓరుగంటి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలకుండా రెండు చోట్ల చెక్ పోస్టుల ఏర్పాటు

## మంథని అగ్రికల్చర్ ఏడిఏ అంజని మిశ్రా



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలో సొసైటీ ప్రైవేట్ దుకాణాలలో కలుపుకొని యూరియా నిల్వలు రైతులకు సరిపడా అందుబాటులో ఉన్నాయని మంథని అగ్రికల్చర్ ఏడిఏ అంజని మిశ్రా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంథని మండలంలో ప్రస్తుత యూరియా నిల్వలు 90.31 టన్నులు ఉన్నాయని, అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలి వెళ్లకుండా మంథని మండలంలో రెండు చెక్ పోస్ట్ లు అడవి సోమనపల్లి, సుందిళ్ల లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు యూరియా వాడాలని సూచించారు.



# విత్తన బంతుల వివరణ కార్యక్రమ నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (జనం సాక్షి)**
బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో తాడ్వాయి మండలం సంతాయిపేట్ భీమేశ్వరాలయ పరిసర అటవీ ప్రాంతంలో విత్తన బంతుల విసరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. భవిష్యత్తు తరాలకు శుద్ధమైన ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గ్లోబల్ వార్మింగ్ నివారించి కాలుష్య రహిత పర్యావరణాన్ని నెలకొల్పడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రతి పాఠశాలలో ఈ సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగిందని, సుమారు మన జిల్లాలో లక్షకు పైగా సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగిందన్నారు. పచ్చదనం పెంచే విప్లవాత్మకమైన ఈ కార్యక్రమంలో జిల్లా ముందు వరసలో ఉన్నందుకు చాలా సంతోషంగా గర్వంగా ఉందిని, విద్యార్థులను ప్రోత్సహించి ఈ బృహత్కర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులను, జిల్లా సైన్సు అధికారిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఒక ప్రాజెక్టు వర్క్ గా ఇచ్చి 2 లక్షల సీడ్ బాల్స్ ను తయారు చేయించి, ప్రతి సంవత్సరం వర్షాలు పడగానే అడవులలో తయారుచేసిన సీడ్ బాల్స్ విద్యార్థుల చేత మరియు ఆయా గ్రామాలలో ఉన్న ప్రజల చేత సమాజంలో ఇట్టి కార్యక్రమం పట్ల చైతన్యం కలిగే విధంగా ఒక పండుగ లాగ నిర్వహించాలనిజిల్లా కలెక్టర్ సూచించారు. భవిష్యత్తులో గ్రామాలలో చాలా ఇబ్బందులు పెడుతున్న కోతులు తిరిగి అడవుల్లోకి వెళ్లిపోవాలంటే ఈ విధంగా తయారుచేసిన పండ్ల మొక్కల విత్తనాల తో పండ్ల చెట్లు మొలకెత్తి పండ్లను ఇచ్చినట్లయితే వన్యప్రాణులకు కావలసిన ఆహారం లభిస్తుంది. అఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాజిద్ అలీ, ఎంపీఓ సరిత రెడ్డి, అటవీ శాఖ అధికారులు, బిక్నూర్ బాలుర ఉన్నత పాఠశాల పాల్వంచ ఉన్నత పాఠశాల, కృష్ణాజివాడి ఉన్నత పాఠశాల,చిట్యాల ఉన్నత పాఠశాల మరియు సంతాయి పేట్ పాఠశాల విద్యార్థులతో పాటు జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి, తాడ్వాయి మండల ఎంఈఓ రామస్వామి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి,సుజాత, రాము, ఫిజికల్ డైరెక్టర్స్ నర్సింహారెడ్డి, హాటికుళ్ళ తదితరులు పాల్గొన్నారు.